ప్రజాశక్తి
ఆదివారం 9 ఫిబ్రవరి 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

బియ్యం తరలిపోతోంది!

- చెలరేగిపోతున్న రేషన్ మాఫియా
- యథేచ్ఛగా అక్రమ రవాణా
- అధికారుల మాటలు బేఖాతరు
- రూ.2.27 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం



పులిగడ్డ వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం (ఫైల్)

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రేషన్ బియ్యం అక్రమ రవాణాను సహించమని అధికారులు చెబుతున్న మాటలు నీటిమూటలు అవుతున్నాయి. రేషన్ మాఫియా చెలరేగిపోతోంది. అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తోంది. ఈ నెల మొదటి వారంలోనే మాఫియా భారీ మొత్తంలో రేషన్ బియ్యం రవాణాకు పూనుకుంది. అధికారులు ఏడు కేసులు నమోదు చేసి రూ. 2.27 కోట్ల విలువైన 510 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది. అక్రమ రవాణాదారులపై ఎటువంటి క్రిమినల్ చర్యలు చేపట్టకుండా 6ఎ కేసులతో సరిపెట్టడంతోనే అక్రమ రవాణా నియంత్రణ మాటలకే పరిమితమైందనే విమర్శలు వినవస్తున్నాయి.

కిలో రేషన్ బియ్యానికి రూ.44 వరకు వ్యయం చేస్తున్నట్లు పౌరసరఫరాల సంస్థ చెబుతోంది. ఇంత ఖర్చు చేసినా నాణ్యమైన బియ్యం సరఫరా అవ్వడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ బియ్యాన్ని వినియోగించుకోలేక కొందరు లబ్ధిదారులు దళారులకు విక్రయిస్తున్నారు. కిలో రూ.12 నుంచి రూ.15 చెల్లించి లబ్ధిదారుల నుంచి (మిగతా 2లో)



జగ్గయ్యపేట మండలం రామచంద్రునిపేటలో ఎండిపోయిన మిర్చి పంట

మిర్చికి తెగులు... రైతులు దిగాలు

- మునుపెన్నడూ లేని విధంగా 'వేరుకుళ్లు' వ్యాప్తి
- ఎండిపోతున్న పంట
- భారీగా పెట్టుబడులు
- నిరాశాజనకంగా దిగుబడులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మెట్ట ప్రాంతంలో వర్షాధారంగా మిర్చి సాగు చేసిన రైతులకు నష్టాలు తప్పడంలేదు. పంట చేతికందే దశలో వేరుకుళ్లు తెగులు సోకి మొక్కలు చనిపోతున్నాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. మిర్చి పంటకు వేరుకుళ్లు (మిల్ట్) తెగులుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట సాగుకు లక్షలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి తీవ్రంగా దెబ్బతిన్నామని లబోదిబో మంటున్నారు. వేరుకుళ్లు తెగులుతో మిర్చి ఎండిపోతుండటంతో ఆరుగాలం కష్టించి సాగుచేసిన రైతన్నకు పంట చేతికందకుండా పోతోంది. మొదట ఒకచోట సోకిన తెగులు క్రమంగా పంట మొత్తం విస్తరిస్తోంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం రామచంద్రునిపేట, షేర్ మహమ్మద్ పేట, తక్కెళ్లపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో ఈ తెగులు విస్తరించింది. దీనిని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు నివారణకు ఎటువంటి పద్ధతి అవలంభించాలో, ఏ మందులు వాడాలో స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. దీంతో రైతులు నష్టాల బారినపడుతున్నారు. మిర్చి పంటపై ఎకరానికి రూ.1.50 లక్షల వరకు ఒక్కో రైతు పెట్టుబడిగా పెట్టాడు. కౌలు రైతు అదనంగా మరో రూ.25 వేలు కౌలు కింద చెల్లించి మిర్చి సాగు చేశారు.

జగ్గయ్యపేట మండలంలో 2,200 ఎకరాల్లో మిర్చి సాగవుతోంది. రామచంద్రుని పేట, తక్కెళ్లపాడు, షేర్ మహమ్మద్ పేట గ్రామాల్లో 350 ఎకరాలు, బూదవాడ గ్రామంలో 350 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో (మిగతా 2లో)

కిడ్నీ వ్యాధి ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

ఎ.కొండూరులో కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ, వివిధ శాఖల సమన్వయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో భవిష్యత్తు కార్యాచరణపై సమన్వయ సమావేశం జరిగింది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులపై ఈ ఏడాది జనవరి 18న జీజీహెచ్‌లో స్పెషలిస్టు వైద్యులతో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సెనిక్ తదితర ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా? అనే దాన్ని నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా నెఫ్రో టాక్సిక్ మెటల్‌కు సంబంధించి సాయిల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ ఒకవైపు సురక్షిత తాగునీటిని అందిస్తూనే మరోవైపు భూగర్భ జలాల నమూనాలను భార, హానికర (మిగతా 2లో)

నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి 4లో

నవ్వులు పూయించిన నాటికలు 8లో

ప్రజా సమస్యలే మా అజెండా

- పోరాడే శక్తులకు అండగా ఉంటా
- 10న నామినేషన్‌ను జయప్రదం చేయండి
- ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారానికి పోరాడే శక్తులకు మండలి వేదికగా, బయటా పిడిఎఫ్ అండగా ఉంటుందని, ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. శనివారం స్థానిక గీతా రీజెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈనెల 10న నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. ఉదయం 10 గంటలకు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో సభ, అనంతరం 12 గంటల నుండి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పిడిఎఫ్ పోషిస్తున్న నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కొనసాగిస్తామని చెప్పారు. 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుండి 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుపొంది, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, ఇతర బాధిత వర్గాల సమస్యల పరిష్కారానికి అత్యంత నిజాయతీగా కృషి చేస్తున్నామని చెప్పారు. మండలి ఆయా వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంతోపాటు, బయట జరిగే పోరాటాల్లోనూ ప్రత్యక్షంగా పాల్గొంటూ మద్దతు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనూ గుంటూరు ఛానల్, వరికెపుడిశెల, కౌలు రైతుల సమస్యలు, పట్టణాల్లో మౌలిక వసతులు వంటి అనేక అంశాలపై నిరంతరం పోరాడుతున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాతలు దూరదృష్టితో టీచర్లు, గ్రాడ్యుయేట్ల సమస్యలపై ప్రాతినిధ్యం కోసం ఏర్పాటు చేసిన టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లోనూ రాజకీయ పార్టీలు నేరుగా పోటీ చేస్తున్నాయని ఈ సందర్భంగా లక్ష్మణరావు అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల సమస్యలకు మండలిలో గొంతుకగా ఉంటానని (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

బియ్యం తరలిపోతోంది!

కొనుగోలు చేసి రేషన్ మాఫియా ఇతర దేశాలకు కిలో రూ.45కు రవాణా చేస్తోంది. భారీగా లాభాలు రావడంతో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. ప్రతి నెలా మొదటి, రెండు వారాల్లో రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో తరలిపోతోంది. ఇలా తరలిపోయే బియ్యంలో కొద్ది మొత్తంలో మాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీన బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో రెండు లారీల్లో రవాణాకు సిద్ధంగా ఉన్న రూ.1.17 కోట్ల విలువైన 260 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాల్గో తేదీన అవనిగడ్డ మండలం అవనిగడ్డ శివారు పులిగడ్డ టోల్ ప్లాజా వద్ద రెండు లారీల్లో రవాణా రూ.1.10 కోట్ల విలువైన మరో 250 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెలలో ఎనిమిది రోజుల్లోనే బియ్యం అక్రమ రవాణాపై ఏడు కేసులు నమోదు చేయ్యాయి. ఈ ఏడాది జనవరిలో ఏడు కేసులు నమోదు చేసి 526.81 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నారు. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు 97 కేసులు నమోదవ్వగా 8,700 క్వింటాళ్లకుపైగా బియ్యం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.38 కోట్ల 28 లక్షలుగా ఉంది. ఈ ఏడాది స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే రూ. 40 కోట్ల 55 లక్షలుగా ఉంది. అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యానికి అనేక రెట్లు మాఫియా తరలించేసిందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేసి రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు

మూలకాలపై ఐసీఎంఆర్, ఏఎన్‌జీఆర్‌యూ ల్యాబ్స్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నందున ఇళ్ల ఆవరణల్లోని నీటి వనరుల నమూనాలను కూడా పరీక్షించాలని సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే ఈలోపు 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లోనూ అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే నవోదయం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతోందని, వీటిని విస్తరించాల్సిన అవసరముందన్నారు. కాపుసారాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వంటివి వాడకుండా చూడటం తదితరాలపై వినూత్నంగా కళాజాతా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాంటకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సీహెచ్ నాగేశ్వరరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్చికి తెగులు... రైతులు దిగాలు



ఎండిపోయిన మిర్చి పంటలను పరిశీలిస్తున్న నాయకులు

సుమారు 50 ఎకరాలలో వేరుకుళ్లు తెగులు సోకినట్లు జగ్గయ్యపేట నియోజకవర్గ ఆర్టికల్చర్ అధికారి టి.వర్ధిని తెలిపారు. ఇటీవల కాలంలో రామచంద్రునిపేట గ్రామంలో తెగులు సోకిన మిర్చి పంటను జిల్లా ఆర్టికల్చర్ అధికారి బాలాజీ నాయక్, గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు మండల వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. మిర్చి పంటకు తెగులు రావడానికి ముఖ్య కారణం ఇటీవల వచ్చిన వరదల వల్ల నీరు మిర్చి పంటలో ఎక్కువ నిల్వ ఉండటం వల్ల మొక్క నానడంతో వచ్చిందని, నేల స్వభావాన్ని బట్టి సైతం ఈ తెగులు వచ్చే అవకాశం ఉందని, ఇటువంటి తెగులు రావడం చాలా అరుదని గత సంవత్సరం వత్సవాయి మండలం పెద్ద మోదుగుపల్లి గ్రామంలో మాత్రమే ఈ తెగులు వచ్చిందని అధికారులు చెబుతున్నారు.

మండలంలోని రామచంద్రునిపేట మారుమూల గ్రామం. ఈ గ్రామంలో పండించిన మిర్చి పంట కోయడానికి తెలంగాణ నుండి కోదాడ, కూచిపూడి, గొండ్రియాల ద్వారకుంట, నల్లబండగూడెం, శ్రీరంగపురం, నారాయణపురం వంటి గ్రామాలు, ఆంధ్రాలోని కె.అగ్రహారం, షేర్ మొహమ్మద్‌పేట, జగ్గయ్యపేట, అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు వంటి గ్రామాల నుండి రోజువారీగా వ్యవసాయ కార్మికులు ట్రాక్టర్లు, ఆటోల్లో వందలాది మంది వచ్చి జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం కార్మికులకు ఎండుమిర్చికి కిలో 10 రూపాయలు, పచ్చిమిర్చికి కిలో 6 రూపాయల నుండి 8 రూపాయల వరకు మిర్చి కోతలకు రైతులు కాంట్రాక్టు పద్ధతిలో ఇస్తున్నారు. మిర్చి పంటను నమ్ముకుని సాగు చేస్తున్న రైతన్నలకు ఈ తెగులు రూపంలో నష్టాలు బారిన పడాల్సి వచ్చింది. దీంతో వ్యవసాయ కార్మికులకూ పని లేకుండా పోయింది.

తెగులుకు రసాయన మందులు లేవు

వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కృష్ణంరాజు

మిరప పంటలోని తెగులు ఉధృతిని ప్రత్యేకంగా పూత సమయంలో గమనించాం. శాస్త్రవేత్తలు, అధికారుల సూచన మేరకు మిర్చి సాగులో తగు మెలకువలను పాటించాలి. ఒకసారి తెగులు గమనించిన తర్వాత సమర్థవంతంగా నివారించే రసాయన మందులు లేవు. నీటి తడులు ఎక్కువగా ఇవ్వటం వల్ల దీని వ్యాప్తి అధికంగా ఉంటుంది. ఈ తెగులు నివారణకు నీటి తాడులు అవసరమైన మేరకు ఇచ్చుకోవాలి. పంట మార్పిడి తప్పనిసరిగా చేసుకోవాలి. వేసవిలో లోతుగా దుక్కులు చేసుకోవాలి. జీవ శిలీంధ్ర నాసిని అయిన ట్రైకోడెర్మా విరిడి రెండు కిలోల చొప్పున వంద కిలోల పశువుల పేడల వృ చెందించి ఆఖరి దుక్కుల్లో వేసుకోవాలి. బ్లూ కాపర్ మందును లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలుపుకుని వేరు మండలం తడిచే విధంగా పోయాలి.

రూ.6 లక్షలు ఖర్చు చేశా

ఆరెగడ్డ వెంకయ్య, రైతు



పచ్చిమిర్చి 2 ఎకరాలు, పండుమిర్చి 2 ఎకరాలు మొత్తం నాలుగు ఎకరాలు సాగు చేశా. ఈ పంటలకు ఎకరానికి 1.5 చొప్పున 6 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాను. పంట చేతికందే సమయంలో ఈ తెగులు సోకి నష్టపోయా.

నాలుగెకరాలు కౌలు తీసుకున్నా

కమ్మాలపల్లి వినోద్



గ్రామంలో నాలుగు ఎకరాలు 1.10 లక్షల రూపాయలతో కౌలుకు తీసుకొని మిర్చి పంట సాగు చేశాను. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ తెగులు వల్ల నష్టాల పాలయ్యాను. ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలి.

ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

కాకనబోయిన లింగారావు, రైతు సంఘం నాయకులు



మిర్చి పంట సాగు చేసి తెగులు వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదకోవాలి. అంతేకాకుండా పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలి. వ్యవసాయ సీజన్ నాటికి రైతులకు సబ్సిడీపై ఎరువులను, విత్తనాలను అందించాలి.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

దంతాల వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి



ఈ తెగులు వల్ల నష్టపోయిన రైతులను, కౌలు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. వ్యవసాయ రంగంలో జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి. పండిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు నిరంతరం ఇటువంటి పంటలపై అధికారులు నిఘా పెడితే పంటలకు తెగులు వచ్చేది కాదు.

ప్రజా సమస్యలే మా అజెండా

తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో యూటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ హనుమంతరావు, యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్, కొండా శివరామిరెడ్డి, కుమార్, డి.లక్ష్మీనారాయణ, అవధానుల హరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు



తేనెటీగల పెంపకం పైఅవగాహన కల్పిస్తున్న కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : తేనెటీగల పెంపకం ఉపాధితో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చునని కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ సూచించారు. శనివారం మానేపల్లి వెంకటేశ్వరరావు భవనంలో పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ ఒక్కొక్క గ్రూప్ కి 20 మంది చొప్పున 10 రోజులపాటు శిక్షణ ఇవ్వటం జరుగు తుందని, ముఖ్యంగా మహిళలు ఓర్పుగా పనిచేస్తారని అందువల్ల మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేసి తేనెటీగల పెంపకంలో మెలకువలను నేర్పుతామన్నారు. ఒక్కొక్కరికి పది పెట్టెలు చొప్పున అందజేస్తామని, వాటి ద్వారా ఆదాయం పొందవచ్చు న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులైన మహిళలు గాని లేదా తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్నవారు శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందడం ద్వారా ప్రభుత్వం ద్వారా సబ్సిడీ లోన్లు పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కె వి ఐ సి ఎగ్జిక్యూటివ్ టీవీ రావు మాట్లాడుతూ ఐరూప తేనెటీగలను అందజేస్తామని, అవి ఎక్కువ తేనె ఉత్పత్తి చేస్తాయన్నారు. ఒక్కొక్క బాక్స్ నుండి సంవత్సరానికి 5 నుండి 13 కేజీల తేనెను ఉత్పత్తి చేస్తాయని, మొత్తం మీద 30 నుండి 40 కేజీల తేనె ఉత్పత్తి చేసుకోవచ్చు నన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ శిక్షణ పొంది తేనె పరిశ్రమ లో భాగస్వాములు కావాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే వినయ్, గ్రామ కార్యదర్శి బి అనిత పాల్గొనగా మహిళా సొసైటీ తరపున మద్దాల కోటేశ్వరమ్మ కే గోవర్ధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు



నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

తొమ్మిది కేజీల గంజాయి స్వాధీనం

- ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురంలో అనుమానంగా తిరుగుతున్న ఆరుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి తొమ్మిది కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన శనివారం జరిగింది. అరెస్ట్ అయిన నిందితుల్లో విజయవాడ దుర్గాపురం ఏరియాకి చెందిన పెడసొనగంటి ప్రణీత్ , విజయవాడ రూరల్ గొల్లపూడి సాయిపురం కాలనీకి చెందిన గంధం జస్వంత్, ప్రసాదంపాడు యాదవుల బజార్ కు చెందిన కొడాలి ఎమరాల్డ్ , స్థానిక సత్యనారాయణపురం బావాజీపేటకు చెందిన గంగ శ్రీను , రామవరప్పాడు ఏరియాకు చెందిన మాయర మహేష్ , కేదారేశ్వరపేట ఏరియా కు చెందిన కాకర్ల చైతన్య ఉన్నారు. ఈ ఆరుగురు వేర్వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి, గంజాయి సేవించు సమయంలో ఒకరి ద్వారా మరొకరు పరిచయమై, గంజాయిని ఆంధ్ర- ఒరిస్సా బోర్డర్ ఏరియాల్లో కొనుగోలు చేసి వీరికి కావాల్సింది వాడుకొని మిగిలిన గంజాయిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం ఏరియాలో కొందరు అక్రమంగా గంజాయి కలిగి ఉన్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు, గవర్నర్ పేట పోలీస్ వారు పైన తెలిపిన ఆరుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 9 కేజీల గంజాయిని, వారు ఉపయోగించే బైక్‌ను స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితులైన మరో ముగ్గురు యువకులు పరారీలో ఉన్నారు.గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ కుమార్, నాగ శ్రీనివాస్ , ఎస్. ఆర్. పేట ఇన్స్పెక్టర్ అహ్మద్ అలీ , వారి సిబ్బందిని అధికారులు అభినందించారు. ప్రజలందరూ తమ తమ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్థాలను రవాణా, విక్రయించడం, సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని సెల్ 9121162475 నెంబరు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

కోళ్ల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఫారం కోళ్ళు పెరటి కోళ్లు ఆకస్మిక మరణాలపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ చిన్న నరసింహారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్లో జిల్లాలోని క్షేత్రస్థాయి అధికారులు సహాయ సంచాలకులు ఉపసంచాలకులు పశు వైద్య అధికారులను ఉద్దేశించి కోళ్ల ఆకస్మిక మరణాల విషయంలో రైతులు సాధారణంగా తీసుకొనే జాగ్రత్తలతో పాటు అదనంగా మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందువల్ల రైతు సోదరులు జాగ్రత్తలు తీసుకొని ఏవైనా మరణాలు సంభవిస్తే అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లోని రైతులు సహాయ సంచాలకులు బి సాంబశివరావును సంప్రదించాలని సూచించారు.



మత్స్యకారుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం తాళ్ళపాలెం పంచాయితీ పరిధిలోని సత్రంపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు చింతా ఏడుకొండలు సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఈ నెల 2వ తేదీన గల్లంతు అవ్వగా ఆయన కుటుంబ సభ్యుల్ని జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు కొక్కిలిగడ్డ రమేష్, పోలాటితిప్ప గ్రామ సర్పంచ్ మోకా రాజు పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు గల్లంతైన ఏడు కొండలు ఆచూకీ కోసం అధికార యంత్రాంగం చేస్తున్న గాలింపు చర్యలను వారికి వివరించారు. అధికారులు చేపడుతున్న గాలింపు చర్యలను వారికి వివరిస్తూ వారిలో మనో ధైర్యం నింపే ప్రయత్నం తాము చేస్తుంటే పేర్ని నాని, అతని కుమారుడిని పంపి బాధిత కు టుంబం ఆందోళన చెందేలా రాజకీయం చేస్తున్నారన్నారు.

రఘుపతి వెంకటరత్నంనాయుడుకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు పుట్టిన పుణ్య భూమి మచిలీపట్నం అని ఆప్త ఫౌండర్ ప్రెసిడెంట్ ఎన్ఆర్ఐ సమ్మెట ప్రసాద్ అన్నారు. అమెరికాలోని భారతీయులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆప్త అండగా ఉంటుందని ప్రసాద్ పేర్కొన్నారు. మిత్ర బందంతో కలసి మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా శనివారం స్థానిక జిల్లా కోర్ట్ సెంటర్లో బ్రహ్మశ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ కొంతమంది అక్రమ వలసదారులను ట్రంప్ ప్రభుత్వం పంపుతుందని భారతీయులు భయపడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. మచిలీపట్నం వంటి పుణ్యభూమిలో విగ్రహం ఏర్పాటు చేసే అవకాశం ఆప్తాకు రావటం అదష్టమని అన్నారు. రాబోయే రోజులలో భారతదేశం యువత స్వదేశంలో సంపదను ఉద్యోగాలను పెంచే దిశలో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



ఢిల్లీ ఆంధ్రా అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మెండు చక్రపాణి,డాక్టర్ అంబటి పాపారావు, సోడిశెట్టి బాలాజీ రావు,మండల దుర్గాప్రసాద్ ,మాదివాడ వెంకట నరసింహారావు , సవరం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగదర్శిని సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- వన్‌టౌన్ : విజన్ ఫౌండేషన్ ఉద్యోగదర్శిని పేరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణా తరగతలను యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. ఆయన తన కార్యాలయంలో విజన్ ఫౌండేషన్ ముద్రించిన ఉద్యోగదర్శిని పోస్టర్‌ను మంత్రి సత్యకుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా విజన్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటుగా ఇటువంటి సంస్థలు అందించే సేవలను సద్వినియోగం చేసుకొని యువత ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని కోరారు. ఫౌండేషన్ ఛైర్మన్ జీ విజయకుమార్ మాట్లాడుతూ తమ సంస్థ పేద, మధ్య తరగతి విద్యార్థులకు బ్యాంకు పరీక్షలు, ఎస్ఎస్‌సీ, ఆర్బీ, ఆర్ఆర్‌బీ, ఎల్ఐసీ, పోలీసు, వీఆర్వో, సచివాలయ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్

ఉద్యోగాల తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు మాసాల తరగతులను విజయవంతంగా ముగించుకున్న వారికి కొనసాగింపుగా ఆన్‌లైన్ పరీక్షలు, డౌట్ క్లారిఫికేషన్ సెషన్లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం గ్రామంలో నాటుసారా అక్రమ రవాణాకు పాల్పడు తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వరమ్మ తెలిపారు. కాకినాడ నుండి ఆటోలో వస్తున్న ఇద్దరు వ్యక్తులను దాడి చేసి అరెస్ట్ చేశామన్నారు. వారి నుండి 70 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈనేపథ్యంలో ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం అమ్మినా,సారా తయారు చేసినా శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - వత్సవాయి : మునేరు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా మూడు ట్రాక్టర్లు పట్టుకున్న సంఘటన మండలంలోని ఇందుగపల్లి గ్రామంలో జరిగింది. మునేరు నదిలో రాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సమాచారంతో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు మెరుపుదాడి చేసి 3 ట్రాక్టర్లను పట్టుకుని, పోలీసు వారికి అప్పగించారు. మూడు ట్రాక్టర్లు యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సిపిఎం కార్యకర్త మృతికి సంతాపం



నాంచారయ్య (ఫైల్)

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండ లం లక్ష్మీపురం శివారు రామనగరంకు చెందిన పాము నాంచారయ్య (70) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం స్వగహంలో మృతి చెందారు. ఆయనకు భార్య నాంచారమ్మ, కుమారుడు,ఇద్దరు కుమార్తెలు. చిన్న వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమాల పట్ల ఆకర్షితుడై 1990లో పార్టీ సభ్యత్వం తీసుకొని తుది శ్వాస వరకు ఎర్రజెండా నెలలో నీడలో కొనసాగారు. చల్లపల్లి జమిందార్ మిగులు భూముల పోరాటంలో పాల్గొని అరెస్టు చేయబడి జైలు జీవితం గడిపారు. రామానగరంలో మిగిలి భూముల పంపిణీలో కీలక పాత్ర పోషించారు. 216 జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి అండగా నిలబడి పోరాటం చేసి ఆర్థిక సహాయం తీసుకు రావడంలో కీలకపాత్ర పోషించారు. రామానగరంలోని నివేశ స్థలాల కోసం పోరాటం చేసిన వ్యక్తిని వ్యక్తి. నాంచారయ్య పార్టీ ఎడల నీతి, నిజాయితీ ,నిబద్ధతతో ఉంటూ ప్రజాశక్తి దినపత్రిక పెంచడంలో కషి చేశారు. ఇటీవల వచ్చిన కష్ణా నది వరద ప్రాంతాలలో బాధితులకు దుస్తులు పంపిణీలో పాల్గొన్నారు. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలోనూ ఉత్సవంగా పాల్గొనేవారు. ఆయన మరణ వార్త విన్న వెంటనే మండల కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, లంకపల్లి సత్యనారాయణ, కుంపటి బాబురావు, గ్రామ ప్రముఖులు ఊసా వెంకటేశ్వర రావులు నాంచారయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, అరుణ పతాకం కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం తెలిపారు, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే పాము నాంచారయ్య మృతి పట్ల సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.



మలబార్‌లో బ్రైడల్ ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో శనివారం బ్రైడల్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎం.జీ. రోడ్డులోని షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశం లో షోరూం హెడ్ అర్జున్ మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళల కోసం అన్ని రకాలైన డిజైన్స్ అందించడం కోసం ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న వివాహ శుభకార్యాల కోసం ప్రత్యేకంగా ఆభరణాలను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. వివరాలకు నగరంలోని మలబార్ షోరూంలో సంప్రదించవచ్చని తెలిపారు.

ఆలపాటిని గెలిపించండి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఫిబ్రవరి 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని తిరువూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు కోరారు. శనివారం సాయంత్రం ఎ.కొండూరు మండలం కంభంపాడు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 1282 గ్రాడ్యుయేట్స్ ఓటర్లు ఉన్నారని వాళ్లంతా పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసేలా చూడాలని కోరారు. తిరువూరు నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా బత్తుల చిట్టిబాబు, నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిశీలకులు డేగల ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ వాసం మునియ్య, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య పాల్గొన్నారు.

వత్సవాయి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండల కేంద్రమైన వత్సవాలు వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సెయింట్ జేవియర్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని సెయింట్ జేవియర్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవిద్యుత్ ప్లాంట్లు, అణు విద్యుత్ ప్లాంట్లు, బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, చమురు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సహజ వాయువు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సౌర విద్యుత్ ప్లాంట్లు, పవన శక్తి విద్యుత్ ప్లాంట్ల ద్వారా విద్యుత్తు ఉత్పాదన జరుగుతుందని విద్యార్థులకు ఆయన వివరించారు. ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ యూనిట్లకు సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమదైన శైలిలో అనేక పరికరాలు తయారు చేసి ఈ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో ఉంచారు. ఎంఎల్‌ఎ కృష్ణప్రసాదు వీక్షించి చిన్నారులతో ముచ్చటించారు. సైన్సు ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో ప్రతిభా పాఠవాలు, సృజనాత్మకత మరింత వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



ప్రదర్శనను చూస్తున్న ఎంఎల్‌ఎ వంసత కృష్ణ ప్రసాద్

14 నుండి డాన్స్ ఐకాన్ సీజన్ 2 ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డాన్స్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అయ్యిందని ప్రముఖ యాంకర్, దర్శకుడు, డాన్స్ ఐకాన్ సీజన్ 2 హోస్ట్ ఓంకార్ తెలిపారు. డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో అందరికీ తెలుసని, డాన్స్ ఐకాన్ 2 అంతకుమించి అలరించబోతుందని చెప్పారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో డాన్స్ ఐకాన్ 2 టీం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాంకర్ ఓంకార్ మాట్లాడుతూ ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్‌ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉందన్నారు. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హోస్ట్‌గా చేస్తుండటం హ్యాపీగా ఉందన్నారు. శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు జడ్జ్‌గా వ్యవహరిస్తున్నారని, డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుందన్నారు. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ తమ షోలో ఉంటుందన్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్లో ఐదుగురు కంటెస్టెంట్స్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తారని చెప్పారు. పంచభూతాల్లాంటి వారి పర్‌ఫార్మెన్స్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుందన్నారు. ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్‌ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుందన్నారు. ముగ్గురు హోస్ట్‌లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారని, డ్యాన్సర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారని చెప్పారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్‌లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్‌లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారని అన్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్ చెప్పారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ హోల్ సమ్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో అని అన్నారు.

అనంతరం డాన్స్ ఐకాన్ 2 మెంటర్స్ మానస్, దీపిక మాట్లాడుతూ సీరియల్‌లో భార్యాభర్తలుగా నటిస్తూ వచ్చామని, ఈ డ్యాన్స్ షోలో మాత్రం మెంటర్లుగా ఒకరితో మరొకరు పోటీపడబోతున్నామని తెలిపారు. ఇటువంటి అవకాశం కల్పించిన ఓంకార్‌కు ధన్యవాదాలు తెలిపారు. డ్యాన్స్ ఐకాన్ 2 ఊహలకు అందని విధంగా అద్భుతంగా ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని చెప్పారు. ఈ సమావేశంలో మెంటర్ ప్రకృతి, డాన్స్ మాస్టర్ యశ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో ఓంకార్, మానస్, దీపిక, యశ్

10న లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 10న జరిగే కృష్ణా – గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎంఎల్‌సి అభ్యర్థిగా కె.ఎస్.లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమంలో ప్రజా సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు విజయవాడ రూరల్ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె.మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా, ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు నామినేషన్ వేయబోతున్నారని, ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఉద్యోగ, కార్మికులు, పెన్షనర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 10వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ, అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి లక్ష్మణరావు నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ రూరల్ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

గంపలగూడెం : జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ (పట్టభద్రులు) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్.లక్ష్మణరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. శనివారం మండలంలోని కనుమూరు, గంపలగూడెం గ్రామాల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, గువ్వల సీతారామిరెడ్డి, మీసాల గోపాలకృష్ణ, జానపాటి వెంకటేశ్వర రావు, తేల్లూరి శాంతకుమారి, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో ప్రచారం...



కార్యక్రమం ప్రారంభిస్తున్న రమణరావు

హోమ్‌లోన్ మేళాకు అనూహ్య స్పందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన హోమ్‌లోన్ ఎక్స్‌పోకు అనూహ్య స్పందన వచ్చిందని బ్యాంక్ సర్కిల్ హెడ్ అభిజిత్ సిన్హా అన్నారు. నగరంలో హోటల్ వివంతలో రెండు రోజుల పాటు హోమ్‌లోన్ ఉత్సవం జరిగిందని అన్నారు. తొలుత క్రిడాయ్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.రమణారావు ప్రారంభించారని అన్నారు. ఈ ప్రదర్శన ద్వారా గృహ రుణ విభాగం కింద 39.కోట్లు, మరో 22 కోట్ల వ్యాపారాన్ని సాధించినట్లు తెలిపారు. డిప్యూటీ సర్కిల్ హెడ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కంచికచర్ల : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండి, వాటికి దూరంగా ఉండాలని కంచికచర్ల ఎక్సైజ్ సిఐ షేక్ అప్రవున్నీసా బేగం అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు శనివారం మత్తు పదార్థాలు – వాటి ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పివి.సుబ్బారెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై సిఐ అఫ్రవున్నీసా బేగం అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ గాలీబు, తెలుగు పండింట్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

దేశప్రగతికి పరిశోధనలే కీలకం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశ ప్రగతికి శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనలే కీలకమని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో కెబిఎన్ కళాశాల ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ శాఖలు సంయుక్తంగా 'ఫంక్షనల్ అండ్ స్మార్ట్ మెటీరియల్స్' అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. రెండోరోజు సదస్సులో సర్దార్ పటేల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, టెలి కమ్యూనికేషన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ వస్తు సేవల వినియోగంలో సాంకేతిక ఆవిష్కరణల ప్రభావాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించి తీరు విద్యార్థులను ఆకట్టుకుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ యూనివర్సిటీ ఆఫ్ టార్టు ప్రొఫెసర్ ఎంజి బ్రిక్ అంతర్జాల మాధ్యమం ద్వారా ఇమ్యూనిటీస్ అయాన్స్ ఇన్ సాలిడ్స్ థియరీటికల్ మోడలింగ్ ఆప్టికల్ ప్రాపర్టీస్ అనే అంశంపై ప్రసంగించారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సుల్లో వివిధ వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 60 మంది పరిశోధకులు పత్ర సమర్పణ చేశారు. ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ వి.రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె కిరణ్ కుమార్, రసాయన శాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ ఓ శైలజ, ఎలక్ట్రానిక్స్ విభాగం అధిపతి ఆర్ ఉదయ్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీనివాసరావు

నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - విజయవాడ : ఏడున్నర దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఏపీ ఎన్జీజీఓ సంఘంలో నాలుగవ తరగతి ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని సంఘానికి నాలుగో స్తంభమైన నాల్గోతరగతి ఉద్యగుల సంక్షేమం ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తామని ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్‌లోని ఎన్జీజీఓ హోమ్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రారంభ కాలం నుంచి ఎన్జీజీవో సంఘానికి మద్దతుగా ఎన్నో ఆందోళన కార్యక్రమాలలో ఉద్యోగులు నిస్వార్థంగా పాలుపంచుకున్నారని అన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ఇంతటి కీలకపాత్ర పోషిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగ స్థానాలు రాష్ట్రంలో 10వేలకు పైగా ఖాళీల గా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం, ఇదే క్రమంలో ఏళ్ల తరబడి నాల్గవ తరగతి ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంతోమంది పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలపై ఏపీ ఎన్జీజీఓ ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఇందుకు కతజ్ఞతాపూర్వకంగా ఏపీ ఎన్జీజీఓ అధ్యక్ష, కార్యదర్శులను ఆత్మీయంగా సత్కరించుకున్నామన్నారు. సమావేశంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, సహాధ్యక్షులు వి.ఎస్.సాయిరాం, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.నారాయణ, కార్యదర్శి ఎన్.ఎల్లయ్య, జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పి.శంకరరావు, కె.శ్రీనివాసరావు, బి.కాటమయ్య, కోశాధికారి యం.మాణిక్యాలరావు, కార్య నిర్వహణ అధికారి జి.గౌరి నాయుడు, విజయవాడ నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు రమేష్ తదితరులుపాల్గొన్నారు.



శివారెడ్డి, విద్యాసాగర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ పునరావాసం కోసం కాదని పట్టభద్రుల కోసం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా శాసనమండలిలో ప్రత్యేకంగా కొన్ని స్థానాలు కేటాయించారని పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. శనివారం ఉయ్యూరు నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆత్మీయ సమావేశం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులు కాంట్రాక్టు ఉద్యోగులు అనేక ప్రజా సంఘాల సమస్యలపై శాసనమండలిలో బలంగా వినిపించడానికి పట్టభద్రులైన ఓటర్లందరూ విజయానికి కషి చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల తేదీలోపు కనీసం మూడుసార్లు అయినా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించాలని ఆయన కోరారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. నరసింహారావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ పై ఏ ఒక్క ప్రకటన చేయడం లేదని నిరుద్యోగులైన యువతి యువకులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని అన్నారు.



అభివాదం చేస్తున్న లక్ష్మణరావు, ప్రజాసంఘాల నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ తరుణంలో ప్రజా సంఘాలు బలపరిచినటువంటి పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణ్ రావు గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కె ఏ విశ్వమోహన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే ఏ ఉమామహేశ్వరరావు , యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి షౌకత్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, డివిజన్ ఇంచార్జ్ మరీదు వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రేమ కుమార్, ఎన్జీవో తాలూకా అధ్యక్షులు రావు, ఏపీ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, సెక్రటరీ హాసన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వ్యవసాయ రంగం ఆదునీకరణలో భాగంగా కేంద్రప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యక విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనున్న నేపధ్యంలో సొంత భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని గన్నవరం ఏడీఏ ఎం సునీల్ అన్నారు. గండిగుంట రైతు సేవా కేంద్రం - 2 లో శనివారం రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పర్య వేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రతిరైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రేష న్ చేయించుకుని యునిక్ ఐడీని భద్రపరచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో వ్యవ సాయ రంగంలో యునిక్ ఐడీతో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీలు, పంటల బీమా వంటి అవసరాలకు ఉపయోగ పడు తుందన్నారు. మండల వ్యవసాయ అధికారి బి నిస్సీగ్రేస్, గ్రామ వ్యవసాయ సహా యకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజక వర్గంలో ప్రజల నుండి స్వయంగా తెలుసుకున్న సమస్యలను కనీసం రోజులో ఒక్క సమస్యనైన పరిష్కరించాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయలంలోని ప్రజావేదికలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షతన పట్టణంలోని 1,36,15 వార్డులోని సమస్యల పరిష్కారానికి వార్డు ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రతి శనివారం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కేటాయించానన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదును తక్షణమే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణంలో ప్రతి రోజు పర్యటనలు చేసి ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని ఇప్పటి వరకు త్రాగునీరు,



సమస్యలు వింటున్న ఎంఎల్ఏ వెనిగండ్ల రాము

శానిటేషన్‌లో ఉన్న లోపాలను సరిచేశానన్నారు. మూడేళ్ల క్రితం ఏర్పడిన పాత పంపుల చెరువు గండి పుడ్చివేశామన్నారు. గుడివాడ పట్టణంలో ట్యాంకర్లు లేకుండా చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. ప్రజలు నేరుగా తమ కార్యాలయంలోకి వచ్చి మీ సమస్యలను తెలియజేయాలని కోరారు. టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, దాసు శ్యామ్‌కుమార్, కొలుసు రాజా, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి 72వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఉభయ దాతలు బలే నాగరాజు కల్పన దంపతులచే నిర్వహించారు. కోలా రాధాకష్ణ అంజనాదేవి దంపతులు పుష్పాలంకరణ సాయంత్రం ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుండి వందలాదిమంది దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వ్రతములు నిర్వహించిన దంపతులకు వైష్ణవి క్యాటరింగ్ నారాయణ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు. ముత్తూట్ బ్లూ పిన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

శ్మశానవాటికలో అభివృద్ధి నిల్



ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో హిందూ శ్మశానవాటిక అభివద్ధి ఆగమ్యగోచరంగా తయారైంది. రాజకీయ నాయకుల మాటలు నీటిమీద రాతలుగా మారిపోయాయి. ప్రభుత్వ పరిస్థితి అదేనని జనాలు అంటున్నారు. వేలాది మందికి ఉపయుక్తంగా ఉండాల్సిన దీనిని అధునా తన సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ఏడేళ్ల కిందట గ్రామ పెద్దల సారథ్యంలో ఒక ప్రణాళిక అనుకున్నారు. కోటి నిధులు ఇస్తామని పాత గన్నవరానికి చెందిన ఓ బిల్డర్ హామీ ఇచ్చాడు. ఆ తర్వాత ఏం జరిగిందో కానీ పనులు చేయడానికి ఆయన ముందుకు రాలేదు. ఆ ప్రణాళిక గాలికి ఎగిరిపోయింది. ఈ శ్మశాన వాటికలు కనీస సౌకర్యాలు లేవని చెప్పాలి. శవం కాల్చిన తర్వాత స్నానం చేయడానికి కూడా నీళ్ల లేవు. ఉన్న చేతి పంపు చెడిపోయింది. దీని రిపేర్లు పంచాయతీకి పట్టడం లేదు. గతంలో కొందరు దాతలు స్పందించి విరాళాలు ఇవ్వడంతో శవం కాల్చడానికి ఒక స్లాబు, అస్తికలు పెట్టుకోవడానికి చిన్న గది నిర్మించారు. శివయ్య విగ్రహాన్ని పెట్టారు. కానీ మిగిలిన పనులు చేపట్టడం లేదు. భవనాలతో పాటు కీలకమైన అంత్యక్రియల నిర్వహణకు వీలుగా ఏర్పాటు చేస్తామన్న ఆధునిక దహనవాటిక నేటికీ అందుబాటులోకి రాలేదు. పైగా ప్రాంగణం మొత్తం మట్టి, చెత్త, ముళ్ళతో అడుగు తీసి అడుగు వేయడా నికి వీల్లేని విధంగా తయారైంది. కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఈ పంచాయతీలో స్మశాన వాటిక అభివద్ధికి చాలా బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో పనులపై ఏకాభిప్రాయం కుదరకపోవడమే కారణమన్న ప్రచారం నెలకొంది. 22 వేలకు పైగా జనాభా కలిగి ఉండి, 7 వేలకు పైగా కుటుంబాలు నివసిస్తున్న గ్రామంలో ఏకైక హిందూ శ్మశానంగా ఉన్న దీని అభివద్ధి విషయంలో పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

పేదలకు భారంగా అంత్యక్రియల ఖర్చు

ఏ గ్రామ పంచాయతీలో ఎక్కడా లేని విధంగా ఈ శ్మశాన వాటికలో అంత్యక్రియల నిర్వహణ ఖర్చు భారీగా ఉండడంపై కూడా విమర్శలు వ్యక్తమవు తున్నాయి. గ్రామ పంచాయతీకి సంబంధంతో మూడు తరాలుగా వారే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీనిపై ఎవరికీ అభ్యంతరం లేదు. ప్రైవేటు వ్యక్తులు రంగంలోకి రావడంతో ఒక్కో మతదేహాన్ని దహనం చేసినందుకు రూ.6 వేల నుంచి రూ.7 వేలు వరకు వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తం భరించడం కష్టంగా ఉంటోందని పేదలు అంటున్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు...

శ్మశాన వాటిక అభివద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని పాలకవర్గం చెబుతోంది. ముందుగా పది లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శ్మశాన వాటిక ఆవరణను మేరకు చేయాలని అనుకుంటున్నట్లు పేర్కొంది. అదేవిధంగా పంపుల ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలని చూస్తోంది. ఈ పనులు ఎప్పుడు జరుగుతాయో వేచి చూడాలి.



పాడైన చేతిపంపు

'గోరు వెచ్చని సూరీడు' కవితా సంపుటికి జాతీయస్థాయి పురస్కారం



ప్రజాశక్తి-నాగాయలంక : అవనిగడ్డ శివారు బందలాయి చెరువు గ్రామానికి చెందిన కవి, రచయిత జి.సూర్యనారాయణ రచించిన లిగోరు వెచ్చని సూరీడులి కవితా సంపుటికి జాతీయ స్థాయిలో గౌరవ పురస్కారం లభించింది. చిత్తూరు జిల్లాకు చెందిన కొనిరెడ్డి ఫౌండేషన్, చదువుల సాహిత్య కళావేదిక వారు 2024 సంవత్సరంలో కవులు, రచయితల నుంచి కవితా సంపుటులను ఆహ్వానించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళ నాడు, కర్ణాటక, మహారాష్ట్రాలనుంచి తెలుగు కవులు నుంచి 81 కవితా సంపు టులు వచ్చాయి. అందులో దివిసీమకవి జి.సూర్య నారాయణ రచించిన తొలి కవితా సంపుటికి గౌరవ సత్కారం ప్రకటించినట్లు నిర్వాహకులు డి.కె. చదువుల బాబు శనివారం సూర్యనారాయణకి ఒక సందేశం లో సమాచారం అందించారు. రెండు దశాబ్దాలకు పైగా జి.సూర్యనారాయణ వేలాది కవితలు, వందలాది కథలు రాయగా తెలుగు లోని అన్ని పత్రికలు ప్రచురించాయి. గతేడాది ఆగస్టు 28వ తేదీన సూర్యనారాయణ రచించిన తొలి కవితా సంపుటిని అవనిగడ్డ లోని గాంధీ క్షేత్రంలో అవనిగడ్డ ఎమ్మెల్యే డా. మండలిబుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ గౌరవ పుర స్కారంకి ఎంపిక పట్ల సూర్యనారాయణ కి పలువురు సాహితీ మిత్రులు, రాజకీయ నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న కొమ్మారెడ్డి పట్టాభిరామ్

యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం :కొమ్మారెడ్డి

ప్రజాశక్తి-చల్లపల్లి : యువతకు ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లిలోని ఎన్టీఆర్ పార్కులో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా సమావేశానికి విచ్చేసిన పట్టాభిరామ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఉపాధి మార్గాలు కల్పించేందుకు, ఒక్కో ప్రాంతానికి ఒక్కొక్క పరిశ్రమ తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కషి చేస్తున్నట్టు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి సాధించామన్నారు. తద్వారా ఇప్పటికే రెండున్నర లక్షల నూతన ఉద్యోగాల సష్టి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరుల అభివద్ధి, యువతకు నైపుణ్యాభివద్ధి కల్పనకు కషి చేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో .నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, సర్పంచ్ పైడిపాములకృష్ణకుమారి పాల్గొన్నారు.

షర్మిలకు స్వాగతం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆకునూరు సమీపాన అక్కినేని కన్వెన్షన్లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొవ్వ మోహనరావు కుమారుడు వివాహానికి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. కాగ్రెస్ నాయకులు ధనే కుల మురళీమోహన్రావు, నరసింహారావు తదితర నాయకులు ఆమెకు స్వాగతం పలికారు.

తాగునీటి సమస్య పరిష్కారం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పురపాలక సంఘం పరిధిలోని 14 వార్డు విలియం పేట ప్రాంతంలో తాగునీటి సమస్యను ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు స్థానికులు పదిరోజుల క్రితం తెలిపారు. విలియంపేట ప్రాంతానికి అధికారులు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రతో కలిసి వెళ్లి తాగునీటి సరఫరాపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు టెక్నికల్ సమస్యను పరిష్కరించి తాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. జగ్గయ్యపేట పట్టణం 14వ వార్డు విలియంపేటలో గత కొంతకాలం నుండి సాంకేతిక సమస్యతో త్రాగునీరు సరిగ్గా అందక వార్డులోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, వార్డులోని ప్రజలు కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎంఎల్‌ఎ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించారు.



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

ఆర్‌కె కళాశాలలో ముగిసిన సదస్సు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండల పరిధిలోని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐఎంఎల్, డిఎస్, సాండ్‌స్పేస్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. మెషిన్ లెర్నింగ్, డేటా ఇంజనీరింగ్ పేరుతో సదస్సు నిర్వహించారు. ఎఐఎంఎల్, డేటా సైన్స్ విభాగాధిపతి షేక్ షాబజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం సదస్సు ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అత్యంత వేగంగా మారుతున్న టెక్నాలజీని భవిష్యత్తుకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకోవాలో ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థులకు అవగాహన వస్తుందని అన్నారు. అనంతరం వివిధ రకాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐ సాయిరాం, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా (శనివారం నందిగామ ప్రాంతీయ రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించటంపై అవగాహన కల్పించారు. గాంధీ సెంటర్ - అనాసాగరం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్ల కలిగే లాభాల గురించి, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహనాలు నడపాలని నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి తెలిపారు. మోటార్ వాహనాలు తనిఖీ చేశారు. అధికారి ఎం.పూర్ణిమ మాట్లాడుతూ ఆర్‌టిఒ ఆఫీసు చందర్లపాడు ఆటోస్టాండ్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదని అన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పాడి పరిశ్రమాభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో శనివారం కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ రైతులతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకొని, మెరుగైన యాజమాన్య పద్ధతులు, పశు పోషణకు సంబంధించిన సూచనలు చేశారు. పాలఉత్పత్తిదారులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. 2024 ఆగస్టు 31న వచ్చిన వరదల వల్ల 41 రోజుల పాటు ఫ్యాక్టరీ మూత పడిపోయిందని తెలిపారు. కానీ ముందస్తు చూపు వల్ల వీరవల్లిలో కామధేను ఫ్యాక్టరీ నిర్మించుకోవడం వల్ల రైతుల నుండి పాల సేకరణ విషయంలో ఎటువంటి ఆటంకం కలగకుండా బిల్లుల చెల్లింపు విషయంలో కానీ, బోనస్ చెల్లింపులో కానీ ఎక్కడా రాజీ కాకుండా చెల్లించామని తెలిపారు. 1965 ఫిబ్రవరి 11న సంవత్సరంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పామర్రులో 250 లీటర్లతో ప్రారంభించిన కృష్ణామిల్క్ యూనియన్ నేడు 12 కోట్ల లీటర్లకు



రైతులతో మాట్లాడుతున్న ఆంజనేయులు

చేరుకుందన్నారు. పాడి రైతులు సహకార సొసైటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ అద్భుతంగా పనిచేస్తుందన్నారు. ఈనెల 11వ తేదీన కులమతాల అతీతంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి పల్లెలో ఒక పండుగ వాతావరణం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివమూర్తి, పాలక వర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు నెక్కళ్ళపు వాణిశ్రీ, ట్రస్ట్ సభ్యులు పి.సత్యనారాయణ, మాజీ పాలక వర్గ సభ్యులు బోయపాటి సుశీలమ్మ, పి.సూరయ్య, పరిసర ప్రాంత సంఘం అధ్యక్షులు ఎం.వనజ, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ప్రజ్ఞావికాసం పరీక్షా పత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాసం పరీక్ష ప్రశ్నాపత్రాలను ఎంఇఒ శ్యామ్ సుందరరావు శనివారం ప్రారంభించారు. తిరువూరు నాగార్జున స్కూల్లో శనివారం జరిగిన ఈ పరీక్షలను విద్యార్థులకు భయం పోగొట్టేందుకు ప్రజ్ఞా వికాసం దోహదపడుతుందని ఎంఇఒ చెప్పారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులు తెచ్చుకునేలా ప్రజ్ఞా వికాసం పరీక్ష పత్రాన్ని తయారు చేసిన యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులను ఎంఇఒ అభినందించారు. తిరువూరు పట్టణంలోని శ్రీనిధి, నాగార్జున, నారాయణ, సిద్ధార్థ, శ్రీ చైతన్య, భాష్యం ప్రైవేటు పాఠశాలలు, జిల్లా పరిషత్ బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 400 మంది ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ



పరీక్షా పత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము లీలా ప్రసాద్, చెరుకు మోహన్ కృష్ణ, యుటిఎఫ్, జెవివి నాయకులు ఎం.హరికృష్ణ, పి.సినయ్య, పి.శోభన్ బాబు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - గంపలగూడెం: రైతులతోపాటు, విద్యార్థులు సైతం 2005 సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలని డిఎఒ విజయకుమారి పేర్కొన్నారు. ప్రతి మంగళవారం బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని దుందిరాలపాడు, తునికిపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విజయకుమారి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై ఎలా చేస్తే లాభసాటో రైతులకు వివరించారు. యూరియాను వ్యవసాయ రంగంలో తగు మోతాదులో మాత్రమే రైతులు ఉపయోగించాలని తెలిపారు. ముందుగా, ఎడిఎ పి.అనితాభాను, రైతు భరోసా కేంద్రం వద్ద, విద్యార్థులు సైతం అగ్రికనెక్టులో భాగంగా తప్పనిసరిగా ఈ పొలం పిలుస్తోందిలో భాగస్వాములు కావాలని, రైతు భరోసా కేంద్రం వద్ద విద్యార్థులతో వివరించారు. ఈ సందర్భంగా, ఎనిమిది, తొమ్మిది తరగతులకు చెందిన విద్యార్థులతో పలు అంశాలు వివరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కో ఫౌండర్ హనరరీ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివి విదేశాల్లో ఉన్నతమైన ఉద్యోగాలు నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తమకు వీలున్నప్పుడల్లా కళాశాలలోని విద్యార్థులకు తమ అనుభవాలను, సలహాలను ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, వివిధ విభాగాల అధిపతులు, 2000-2004 సంవత్సరానికి చెందిన విద్యార్థులు, రీ యూనియన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

'బిసిలకు 34 శాతం హర్షణీయం'

ప్రజాశక్తి - తిరువూరు : నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం కూటమి ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని టిడిపి బిసి విభాగం జిల్లా నాయకుడు నర్సింగు నాగరాజు అన్నారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలుకు బిసి సంఘాల పోరాటానికి కూటమి ప్రభుత్వం మద్దతుగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా ఒక్కొక్కటి అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పరిపాలన కొనసాగిస్తున్నారని నాగరాజు తెలిపారు. వైసిపి ప్రభుత్వం నామినేటెడ్ పద వుల రిజర్వేషన్ కుదించి బిసి సామాజిక వర్గాలకు తీరని అన్యాయం చేసిందన్నారు.

'శ్రీనిధి'లో ఫేర్‌వెల్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీనిధి జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం సందడిగా జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మార్చి 2024లో రాసిన పబ్లిక్ ఎగ్జామ్స్‌లో మెరిట్ స్టూడెంట్స్‌కు కళాశాల యాజమాన్యం మెమెంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాహిణి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ ముత్యాల కిషోర్ బాబు, ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, శ్రీనిధి జూనియర్



కళాశాల ప్రిన్సిపాల్ వేగి శ్రీనివాస రావు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



పందుల పెంపకాన్ని పరిశీలిస్తున్న సంచాలకులు

సీమ పందుల పెంపక కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముత్యాల గ్రామ సమీపంలో గల సీమ పందుల పెంపక కేంద్రాన్ని శనివారం పశు సంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీమ పందుల పెంపక కేంద్రంలో మొత్తం ఎన్ని పందులున్నాయి, వాటి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం జగ్గయ్యపేట పట్టణంలో గల పశు వైద్యశాలను తనిఖీ చేసి ల్యాబ్‌కు అవసరమైన పరికరాలను సరఫరా చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గల రైతులు తమ పశువుల పశుగ్రాసాలు సాగు నిమిత్తం ఉన్న పొలాలను గ్రాసం కొరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పారిశుధ్య పనులపై ఆరా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణ బాబు, ఎఇ ఫణి శ్రీనివాసరావుతో కలిసి గాంధీ సెంటర్లో పారిశుధ్య పనులను తనిఖీలు నిర్వహించారు. అనంతరం మంచినీటి సరఫరా చేసే పైపులైన్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న మంచినీటి శాంపిల్స్‌ను మంచినీళ్ళు సరఫరా అధికారులతో కలిసి పరిశీలించారు.

జనసేన కార్యాలయానికి సెంటు భూమి వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో జనసేన కార్యాలయానికి ఒక సెంటు భూమిని వితరణగా అందజేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు చింతలపాటి వెంకటకృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పల్లపు అమరయ్య ఈ భూమిని పార్టీ కార్యాలయం పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి, పత్రాలను గురువారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో అప్పగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వట్టికుంట కృష్ణ, బత్తుల గణేష్, ఏడుకొండలు, గోపరాజు, సురేష్ ఉన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో అన్నా క్యాంటీన్‌ను నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణ బాబు శనివారం పరిశీలించారు. ప్రజలకు అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. ప్రజలకు స్వయంగా వడ్డించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరానికి చెందిన ఇసుగంటి సత్యవతి శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కాపా రవీంద్రనాథ్

ఘనంగా మాతృ వందనం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కాకతీయ అపోలో విద్యాసంస్థలలో శనివారం స్పోర్ట్స్ మీట్ , మాతృ వందన కార్యక్రమాలు ఎంతో అట్టహాసంగా జరిగాయి. వివిధ రకాల ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవంతో పాటు చిన్నారుల డాన్స్ ప్రోగ్రామ్స్ అందరిని ఆకట్టుకున్నాయి. సభలో ముఖ్యఅతిథిగా అన్నవరపు బ్రహ్మయ్య సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని , తల్లిదండ్రుల పట్ల పెద్దల పట్ల ,ఉపాధ్యాయుల పట్ల , భక్తిశ్రద్ధలతో మెలగాలని కాంక్షించారు.శ్రీ కాపా రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులు నేర్పాలని సూచించారు. మధ్యాహ్నం అమ్మకు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ , జర్నలిస్ట్ డా. జి .అనిత మాట్లాడుతూ పిల్లలు అడిగిన కోర్కెలలో వారి అవసరానికి ఉపయోగపడే వాటినే నెరవేర్చాలన్నారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణకుమారి, విద్యాసంస్థల చైర్మన్ రవీంద్రనాథ్, కాకతీయ ఎక్సలెన్స్ స్కూల్ , డైరెక్టర్ కార్తికేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో పట్టణంలోని డిపోలో శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కార్యక్రమంలో గ్యారెజ్ వద్ద నుండి బస్ స్టేషన్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. డిపో ట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ ముకిరి రజని, సూపరింటెండెంట్ బాణావతు నాగేశ్వర రావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ చిలకా నాగేశ్వరరావు, ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ సెక్రటరీ ఏ ఆనంద్, మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సెక్రటరీ గంటా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బస్ స్టేషన్ ప్రాంగణం ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

మోపిదేవి లంకలో 104 వైద్య సేవలు

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14 వైద్య సేవలను వినియోగించుకోవాలని మోపిదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ త్రినాథ్ పేర్కొన్నారు. శనివారం మోపిదేవి మండలం పరిధిలోని మోపిదేవి లంక గ్రామంలో సచివాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయితే మందులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని, అసలు గ్యాస్ బిళ్ళలు స్టాక్ లేదంటున్నారని నాగాయతిప్ప గ్రామానికి చెందిన విశ్వనాథపల్లి రాజారావు వాపోయాడు.

ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విటిపిఎస్ ఏ కాలనీ మైదానంలో నారాయణ ప్రీమియర్ లీగ్ 2024-25 స్పోర్ట్స్ మీట్ పోటీలను శనివారం మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతీయ జెండాను ఎగురవేశారు. శాంతి కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. నారాయణ స్కూల్స్ వెస్ట్ జోన్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు కష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుఢ్యానికి దోహదపడ తాయన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. పిల్లలు ఆటల లో పాల్గొనడంతో వారిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. వారి మానసిక స్థితిని మెరుగు పడుతుంది అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుం దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా



పోటీలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణప్రసాద్

పిల్లలను క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని నందిగామ ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం నందిగామ నియోజకవర్గంలోని 42 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.38 లక్షల 98 వేల 135 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో




చెక్కులు అందించిన ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

ఉపయోగ పడుతోందన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న కుటమి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించడం కంటే వృద్ధుల మధ్య నిర్వహించడం అభినందనీయమని బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె) అన్నారు. శనివారం స్థానిక బేతవోలు, మందపాడులోని వృద్ధుల ఆశ్రమంలో చిన్నారి లిషిత పుట్టినరోజు సందర్భంగా ఫ్రూట్స్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్కె మాట్లాడుతూ చిన్న నాటి నుంచి పిల్లలకు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేయడం నేర్పించడం గొప్ప విషయ



మన్నారు. ఈ కార్యక్రమంలో లంక రాంబాబు, లిషిత కుటుంబ సభ్యులు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

క్వారీలో బ్లాస్టింగ్‌తో దెబ్బతింటున్న పంట పొలాలు

- జి.కొండూరులో రైతుల ఆవేదన

ప్రజాశక్తి జి కొండూరు : మండలంలోని గడ్డమడుగు లోయ ప్రాంతంలో క్వారీలలో చేసే బ్లాస్టింగ్ కారణంగా తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు. క్వారీలలో బండరాలను తొలిచేందుకు రిగ్ బ్లాస్టింగ్ చేయడంతో బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ము పంట పొలాల పైకి చేరడంతో నష్టపోతున్నామంటూ క్వారీ యజమానులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలుడు దాటికి బండరాళ్లు ఎగిరి తమ పంట పొలాల్లో పడుతున్నాయని దానివలన చేతికొచ్చిన పంట పాడవుతుందని ఆవేదన వ్యక్తం చెస్తున్నారు. పొలాల్లో పనిచేయడానికి ఈ బ్లాస్టింగ్ కు భయపడి కూలీలు కూడా ఎవరూ రావడం లేదని అంటున్నారు. క్వారీల నుండి బండరాళ్లను క్రషర్ కు తరలించే క్రమంలో భారీ వాహనాల నుండి భారీగా దుమ్ము వెలబడుతుందని దుమ్ము నివారణకు కనీసం నీటి ట్యాంకర్ ను కూడా పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమని శ్రీ ఆదిత్య హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు ఎండి



మాచినేని కోటేశ్వరరావును రైతులందరూ వెళ్లి అడుగుగా తమను భయభ్రాంతులకు గురిచేస్తూ బూతులు తిడుతున్నారని ఆరోపిస్తున్నారు. రైతులు.క్వారీ యజమానుల నుండి తమ పంటలను, ప్రాణాలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

బ్లాస్టింగ్ను వెంటనే నిలిపేయాలి

పగడాల ఆంజనేయులు జిల్లా రైతు సంఘ కార్యదర్శి

రైతుల పంట పొలాలపై దుమ్ము చేరకుండా రోడ్డును నీళ్ల ట్యాంకర్ తో తడపాలి. నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ చేస్తున్న రిగ్ బ్లాస్టింగ్ను వెంటనే నిలిపేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసులోవాలి.



కమిషనర్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

తిరుపతమ్మను దర్శించుకున్న ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు లోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహెూత్సవం భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్‌బాబు తిరుపతమ్మ అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి శ్రీయుత కార్యనిర్వాహణ అధికారి వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆశీర్వ చనం చేసి శేష వస్త్రాలు అమ్మవారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి పోలీస్ అధికారులతోనూ దేవాలయ అధికారులతోనూ సమీక్ష నిర్వహించి భక్తులకు కల్పించు సౌకర్యాలను బందోబస్తు ఏర్పాట్లను కళ్యాణం స్టేజి ఏర్పాట్లను ఆలయం వద్ద జరుగుతున్న కళ్యాణ మహెూత్సవం పనులను పరిశీలించారు.



వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ తాతయ్య

సమస్యల పరిష్కారానికి ప్రజా గ్రీవెన్స్

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఏ రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయిలో ముగుపర్తి కోటేశ్వరరావు ఇంటి ఆవరణలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజల నుంచి వినతులను స్వీకరించేందుకు శనివారం ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌లో లింగాల గ్రామం వద్దగల మునేరు బ్రిడ్జి నూతనంగా నిర్మించాలని కోరారు. తాగునీటి సమస్య, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. శ్మశాన వాటికల్లో డెవలప్‌మెంట్‌ను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి బిల్లులు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, నెల్లూరు శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ శ్రీ శుక శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహెూత్సవాలలో రెండో రోజు శనివారం ఆలయ ఈవో గంగాధర్ ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు ముదిగొండ శశాంక ఆరాధ్య, ఆలయ పురోహితులు సన్నిధానం కిషోర్ శర్మ , ఆలయ ఉప ప్రధాన అర్చకులు దండిభట్ల బాలకష్ణ శాస్త్రి ,ముఖ్య అర్చకులు యడవల్లి సీతారామకష్ణ ప్రసాద్, సత్య కష్ణ, పవన్ కుమార్ల ఆధ్వర్యంలోమహా గణపతి పూజా పుణ్యాహవాచనం వాస్తు పూజ , అఖండ ప్రతిష్టాపన అంకురారోపణ అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణ పూజలు జరిగాయి. సెంటర్లో ఏర్పాటు చేసిన కళావేదికపై శ్రీ భాగవతల వెంకట రామశర్మ శిష్య బందం చే కూచిపూడి జానపద నత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. స్వామివారిని నంది వాహనంపై మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమగ్రామ సేవ ఘనంగా నిర్వహించారు.

11న 'శారద'లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గాంధీనగర్‌లోని శారద డిగ్రీ కళాశాలలో ఈ నెల 11న క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ కుందా రామ నారాయణ తెలిపారు. శనివారం కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో 11వ తేదీ మంగళవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు. తమ కళాశాల విద్యార్థులతో పాటు నగరంలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఈ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులతో పాటు చివరి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. డిగ్రీ పూర్తయ్యే లోగా ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశంతో శారద కళాశాల వివిధ కార్పొరేట్ కంపెనీలతో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు. ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని విద్యార్థులు వివరాలకు కళాశాల ఆఫీసులో సంప్రదించవచ్చని తెలిపారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న యాజమాన్యం

12న పిబి సిద్ధార్థలో శాస్త్ర విభాగాల మెగా ఈవెంట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాస్త్రవిజ్ఞానాన్ని యువతరంలో వ్యాప్తిచేయడానికి సీయన్షియా పేరుతో విజయవాడలోని పి.బి.సిద్ధార్థ కళాశాలకు చెందిన వృక్ష, జంతు, జీవసాంకేతికశాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఈ నెల 12న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్, వృక్షశాస్త్రాధిపతి డాక్టర్ పువ్వాడ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కళాశాలలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల ఆవిష్కరించారు. సియన్షియా కోకన్వీనర్ డాక్టర్ సాంబానాయక్, అధ్యాపకులు డి.శ్రావణి, సిహెచ్.శిరీష, పి.లలితాప్రియాంక పాల్గొన్నారు. సియన్షియాలో భాగంగా ఈ నెల 12న ఉదయం నుంచి సాయంత్రం వరకు క్విజ్, పి.పి.టి., పోస్టర్, అరుదైన జీవజాల సమాచార ప్రదర్శన, మిస్టర్ అండ్ మిస్ బయో తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఎన్టీఆర్, కృష్ణా, ఉభయగోదావరి, గుంటూరు జిల్లాల నుంచి డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు.

హిందీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి ప్రవేశిక, విశారద మరియు ప్రవీణ పరీక్షలు శనివారం తిరువూరు సర్వోదయ యూపి పాఠశాలలో ప్రారంభమయ్యాయి. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట తదితర మండలాల నుంచి 50 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యా రు. ఆదివారం జరిగే ప్రాథమిక నుంచి రాష్ట్ర భాష పరీక్షలకు 76 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ రమణమూర్తి తెలిపారు. ఈ పరీక్షలను దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రథమ శ్రేణి హిందీ ప్రచార రేపాక రఘునందన్ పర్యవేక్షించారు.



పరీక్షకు హాజరైన విద్యార్థులు

కార్మికుల ఐక్య పోరాటంతో విజయం

విజయవాడ కేదారేశ్వరపేటలోని మ్యాంగో మార్కెట్ ముఠా కార్మికులు ఐక్యంగా పోరాడి తమ కూలి రేట్లను నిలబెట్టుకున్నారు. ఈ మేరకు మార్కెట్ అసోసియేషన్ పాలకవర్గం, కార్మిక సంఘాల నేతలతో చర్చించి కూలి రేట్లను శనివారం ఫైనల్ చేశారు. గతం సాంప్రదాయం ప్రకారం ఇస్తున్నట్లుగానే కార్మికులకు రెండు కూలీలు ఇచ్చేలా అసోసియేషన్ నేతలు నిర్ణయం చేశారు. బండిలో నుంచి మరో బండికి సరుకు వేయడం, సరుకు మారిస్తే 'కేరాఫ్' ఒకటిన్నర కూలి ఇవ్వడానికి అసోసియేషన్ నేతలు అంగీకరించారు. బండిలో నుంచి బండిలోకి సరుకు వేస్తే ఒక కూలి మాత్రమే ఇస్తూ పలువురు వ్యాపారులు కార్మికులను పలు రూపాల్లో ఇబ్బందులకు గురిచేసిన నేపథ్యంలో విసిగి వేశారి, జనవరి 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు మార్కెట్‌లోని వందలాది మంది ముఠా కార్మికులు ఐక్యంగా పోరాడిన విషయం తెలిసిందే. గడిచిన 60 ఏళ్ల మార్కెట్ చరిత్రలోనే కూలి రేట్లు నిలబెట్టుకోవడానికి ఇటువంటి ఐక్యపోరాటం జరగలేదని కార్మికులు గుర్తు చేస్తున్నారు. కార్మికులు చేసిన పోరాటానికి సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి అండగా నిలిచిన విషయం కూడా తెలిసిందే. ఒక వైపు ఐక్యంగా కార్మికుల పోరాటం, వీరికి అండగా వామపక్షాలు, కార్మిక సంఘాల నేతలు నిలబడి పోరాటంలో ప్రత్యంగా పాల్గొని, అసోసియేషన్ నేతల, వ్యాపారుల కుట్రలు, శ్రమ దోపిడీ తీరును బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. ఉద్యమం ఉధృతం అవుతుందనే భయాందోళనతో చేసేది లేక అసోసియేషన్ నేతలు రాయబారానికి విచ్చేసి రెండు కూలీలు ఇవ్వడానికి గత నెలలో జరిగిన అందోళన సందర్భంగా అంగీకారానికి విచ్చేసి, ఇప్పుడు ఒప్పందం చేసుకున్నారు. దక్షిణ భారత దేశంలోనే విజయవాడ మ్యాంగో మార్కెట్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఈ మార్కెట్‌లో సుమారు వెయ్యి మంది ముఠా కార్మికులు నిత్యం పని చేస్తుంటారు. రెండు వందల వరకు షాపులున్నాయి. 24 గంటల పాటు కార్మికులు పనుల్లో మునిగితేలుతుంటారు. ఈ మార్కెట్ నుంచే వేరే రాష్ట్రాలకు, అలాగే ఇతర రాష్ట్రాల నుంచి ఈ మార్కెట్‌కు అనేక రకాల విలువైన పండ్లు రోజుకు కోట్లల్లోనే మార్కెటింగ్ జరుగుతుంటుంది. అయితే మొదటి నుంచి

వీక్షణం

అటు కార్మికులకు, ఇటు వ్యాపారులకు ఒక రకమైన సహృద్భావ వాతావరణం, అంగీకారంతో సరుకు ఎత్తుడు, దించుడు పనులు జరుగుతూ.. తగిన కూలీ కూడా కార్మికులు పొందుతూ ఉన్నారు. కాకపోతే ఇటీవల కొత్త వారు రంగ ప్రవేశం చేసి, వ్యాపారులుగా అవతారం ఎత్తి, లేనీపోనీ నిబంధనలు అంటూ కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు జరిగిన కుట్రను కార్మికులు ఐక్యంగా ఛేదించి, తిప్పికొట్టారు. అయితే ఇక్కడ కార్మిక చట్టాలు వర్తించడం లేదు. దశాబ్దాల తరబడి పని చేసి... అనారోగ్యం పాలయినా ఇఎస్ఐ వంటి వైద్య సదుపాయం లేదు. అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సి వస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది కార్మికులున్న మార్కెట్ ప్రాంతంలో కార్మికుల విశ్రాంతి కోసం ప్రత్యేకమైన వసతి లేదు. కార్మికులతో పాటు విక్రయదారులు, వ్యాపారులు, ముఖ్యంగా పండ్లు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులకు మలమూత్ర విసర్జనకు కూడా అనువైన పరిస్థితులు లేవు. భయంకరమైన దుమ్ము, ధూళి, పెరుగుతున్న వాహనాలు, జనం రద్దీతో కూడా కార్మికులు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల కాలంలో స్థానిక కార్పొరేటర్ కౌన్సిల్‌లో ప్రస్తావించిన విషయం కూడా తెలిసిందే. అనుకోని రీతిలో ఏదైనా అగ్ని, ఇతర ప్రమాదాలు చోటు చేసుకుంటే వాటిని నివారించడానికి అందుబాటులో సరైన ఎక్విప్‌మెంట్ లేని వైనం మార్కెట్లో నెలకొంది. ఇదే విషయాన్ని పలు సార్లు విఎంసి అధికారులు కూడా ప్రస్తావించిన విషయం తెలిసిందే. పెరిగిన వ్యాపారం, జనం,వాహనాల రద్దీకనుగుణంగా మార్కెట్‌ను విస్తరించాల్సి ఉన్నా...ఆ దిశగా ప్రభుత్వం, విఎంసి కౌన్సిల్, మార్కెట్ అసోసియేషన్ సరైన ఆలోచన, నిర్ణయం చేయడం లేదనే చర్చ వ్యాపార వర్గాల్లో చోటు చేసుకుంది. ఇప్పటికయినా కార్మికులు నిలబెట్టుకున్న రెండు కూలీలు సక్రమంగా అమలుచేయడంతో పాటు వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అసోసియేషన్ నేతలను కార్మికులు కోరుతున్నారు.

- విహెచ్‌ఆర్

నవ్వులు పూయించిన నాటికలు



మా ఇంట్లో మహాభారతం నాటికలోని ఓ సన్నివేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మనస్సారా హాయిగా నవ్వుకునేలా సందేశాత్మక, సునిశిత హాస్యంతో ఆహ్లాదపరచిన నాటికలు శనివారం కూడా కొనసాగాయి. సిద్ధార్థ కళా పీఠం సౌజన్యంతో సుమధుర కళా నికేతన్ 27వ తెలుగు హాస్య నాటికల పోటీలు, 51వ వార్షికోత్సవం మొగల్‌రాజ్‌పురంలోని పి.బి.సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో రెండోరోజు మూడు హాస్య నాటికలు ప్రదర్శించారు. హాస్య నాటికలకు కథా బలం తక్కువగా ఉంటుంది. సంఘటనలు, సంభాషణ ఉచ్ఛారణ, నటన ద్వారా ప్రేక్షకులను నవ్విస్తారు. మనిషి నిరంతర జీవన పోరాటంలో అనేక ఒత్తిళ్ళకు గురవుతున్నాడు. మానసిక ప్రశాంతతకు కళలు దోహదపడతాయి. అందుకే ప్రతి ఒక్కరూ మనోనికాసాన్ని కలిగించే నాటకం, నత్యం, జానపద కళలను ఆదరించాలి, ప్రోత్సహించాలి. పోటీల్లో మొదటి ప్రదర్శనగా ఇవిఎస్ కళా సమితి, విజయవాడ వారు దంత వేదాంతం నాటిక ప్రదర్శించారు. పొరపాటున విషం కలిపిన కాఫీ తామే తాగి ఉంటామని, కుటుంబ సభ్యులు, బంధువులు భయంతో అల్లాడటం, పరీక్షించడానికి వచ్చిన వైద్యుడు కూడా తాను తాగానేమోనని భయపడటం, చివరకు కథ సుఖాంతం కావటం దంత వేదాంతం నాటిక సారాంశం. ఈ నాటికకు చక్కని సంభాషణలు పొందరుపరచగా దర్శకుడు ఈవన రమేష్, బొర్రా నరెన్, కత్తి శ్యాం ప్రసాద్, ఎం నాగరాజు, మల్లేశ్వర పట్నాయక్, భాగ్యరాజ్, జి.సత్యనందిని నటించి హాస్యాన్ని పండించారు. మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్, చిలకలూరిపేట వారు మా ఇంట్లో మహా భారతం రవీంద్రబాబు రచనను, ఎన్.వెంకటేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. నలభై ఎకరాల పొలం ఉన్నా, చదువు, ఉద్యోగం లేని ముప్పై ఆరేళ్ళ వాసుకి ఎవ్వరూ పిల్లనివ్వక పెళ్ళికాదు. దీనిని నవ్వులతో కూడిన దృశ్య నాటికగా కళాకారులు ప్రదర్శించారు. దీనికి నడంపల్లి వెంకటేశ్వర రావు దర్శకత్వం వహించగా, రచయిత మద్దుకూరి రవీంద్రబాబు, ఎస్ జ్యోతి రాణి, డి.శ్రీహరి, పి.పండు, పి.భుజంగరావు, వై.భవాని నటించారు. చివరిగా భద్రం ఫౌండేషన్ వెల్‌ఫేర్ సొసైటీ, విశాఖపట్నం వారి దొందు దొందే నాటికను డేవిడ్ రాజు రచన, దర్శకత్వంలో ప్రదర్శించారు.

యువతను కళల పట్ల ఆకర్షితులను చేయాలి

నేటి యువత చదువు, ర్యాంకులు, ఉద్యోగం, సంపాదన ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు తప్ప, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆనందాన్ని ఇచ్చే కళలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ సిఇఒ ఆర్.మల్లిఖార్జునరావు అన్నారు. యువ పురస్కార సభకు ముఖ్య అతిథిగా మల్లిఖార్జునరావు ప్రసంగిస్తూ నేటి యువత సెల్‌ఫోన్, అంతర్జాలం ఉచ్చులో బిగుసుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున విద్యా సంస్థ(కొండపల్లి) వ్యవస్థాపకులు దేవినేని కిషోర్ కుమార్ మాట్లాడుతూ కనుమరుగయిపోతున్న కళలను భావితరాలకు అందించాలని సూచించారు. అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు సామంతపూడి వెంకటేశ్వర రాజు, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఎ.పూర్ణానందం సందేశాలు ఇచ్చారు. సంస్థ అధ్యక్షులు సామంతపూడి నరసరాజు సభాధ్యక్షుడుగా మాట్లాడతూ రాబోయే కాలంలో తమ సంస్థ యువతకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు రూపొందిస్తాం అన్నారు. ఈ సభలో ఉన్నత విద్యావంతులు, తమ కళాప్రతిభతో పలువురు మన్ననలు అందుకుంటున్న పి.సాయి శంకర్, బి.రూపాశ్రీలకు శనగల కబీర్ దాస్ స్మారక యువ పురస్కారం అందించి సత్కరించారు.

అత్యాధునిక సదుపాయాలతో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న ఆస్పత్రి యాజమాన్యం, వైద్యులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : గడచిన రెండున్నర దశాబ్దాలుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్న పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్‌ను స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మల్టీ స్పెషాలిటీ, ట్రామా, క్రిటికల్ కేర్ సెంటర్‌గా ఆధునీకరించామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోనే అతిపెద్ద క్రిటికల్ కేర్ సెంటర్‌గా ఆధునీకరించబడిన నూతన హాస్పిటల్‌ను ఈ నెల 9న లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో, సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం, 1999లో 20 పడకల ఆసుపత్రిగా తమ ప్రస్థానం ప్రారంభమైందని చెప్పారు. అక్కడి నుంచి రెండేళ్లలో 50 పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి చేశామని, 2007లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుచేశామని, 2011లో బైపాస్ సర్జరీలను ప్రారంభించామని తెలిపారు. 100 పర్సెంట్ సక్సెస్ రేటుతో ఏడువేలకు పైగా బెలూన్ యాంజియోప్లాస్టీలు నిర్వహించామని, 31 వేలకు పైగా యాంజియోగ్రాంలు, 99.97 శాతం సక్సెస్ రేటుతో 5,747 సీటీ సర్జరీలు, వందశాతం సక్సెస్ రేటుతో 1,366 ప్రైమరీ పిటిసిఎఎస్ చికిత్సలు చేశామని వెల్లడించారు. 10 లక్షల మందికి పైగా పేషెంట్లకు చికిత్సలందించామని పేర్కొన్నారు. 'కార్పొరేట్ క్వాలిటీ.. ఎఫర్డబుల్ రియాలిటీ' నినాదంతో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గతేడాది హాస్పిటల్ సిఇఒగా బాధ్యతలు చేపట్టిన తన కుమారుడు డాక్టర్ పల్లెం ఆకాశ్ నేతృత్వంలో, ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలనే సంకల్పంతో ప్రపంచస్థాయి సదుపాయాలతో మల్టీస్పెషాలిటీ క్రిటికల్ కేర్ సెంటర్‌గా పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటరును అభివృద్ధి చేశామని డాక్టర్ పెద్దేశ్వరరావు వివరించారు. అనంతరం, డాక్టర్ పల్లెం ఆకాశ్ మాట్లాడుతూ మొత్తం 150 బెడ్లు, 8 ఐసియులతో 100 క్రిటికల్ కేర్ బెడ్లతో వివిధ విభాగాల వైద్య సేవలను ఒకేచోట అందిస్తామని తెలిపారు. కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, ఆర్థోపెడిక్, ట్రామా తదితర విభాగాలకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్‌లో సేవలందిస్తారని డాక్టర్ ఆకాశ్ వివరించారు. ఈ నెల 9న జరిగే ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, స్టార్ హాస్పిటల్స్ ఎమ్‌డి డాక్టర్ మన్నం గోపీచంద్, పలువురు ఎంఎల్ఎలు, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సిహెచ్.ప్రసాద్ బాబు, డాక్టర్ ఎస్.భాను ప్రభాకర్, డాక్టర్ వి.సుశాంత్ రెడ్డి, డాక్టర్ సింధు చాగంటి, డాక్టర్ పవన్ సాయి పోతుల, డాక్టర్ కె.శ్రీనివాస్ బాబు, డాక్టర్ రామ్ ప్రతాప్ కొనకళ్ల, డాక్టర్ కె.రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.